విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, ఆదివారం 02, జూలై 2023

తక్కువ బరువుతో, ఆరున్నర నెల్లలకే జన్మించిన పసికందుకి ప్రాణం పోసిన వైద్యులు

విశాలాంధ్ర - నంద్యాల : ఆళ్లగడ్డ వాస్తవ్యులైన హైమావతి అనే గర్భిణికి, బీపీ అదుపులో లేకపోవడము, తల్లి గర్భంలో ఉన్న శిశువుకు రక్త ప్రసరణ మందగించడంతో అత్యవసర పరిస్థితిలో ఆరున్నర నెల్ల లకే లైఫ్ హాస్పిటల్ వైద్యులు డెలివరీ చెయ్యడం జరిగింది. అనంతరం ఆ బాబును నంద్యాలలోని సిసింద్రి చిన్న పిల్లల ఆసుపత్రిలో 70 రోజులు నియోనిటాల్ ఐసీయులో చికిత్స చేసి , దాదాపు 30 రోజులు వెంటిలేటర్ చికిత్స అందించి ప్రాణాపాయం నుండి గట్టెకించారు. ఈ మేరకు శనివారం సిసింద్రి చిన్న పిల్లల ఆసుపత్రిలో నిర్వహించిన సమావేశంలో డాక్టర్ సురేంద్రనాథరెడ్డి, మధుసూధన్ రెడ్డి డాక్టర్ల బృందం మాట్లాడరు. గత అయిదు 5 సంవత్సరాలుగా 62 మంది నెలలు నిండకుండా జన్మించిన 1 కేజీ కన్నా తక్కువ బరువుతో జన్మిం చిన శిశువులను అతి తక్కువ ఖర్చుతో మెరుగైన చికిత్స అందించగలిగామన్నారు.శిశువు ప్రాణాలు కాపాడినందుకు వారి కుటుంబ సభ్యులు డాక్టర్లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిసింద్రి చిన్న పిల్లల ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభం

విశాలాంధ్ర - నంద్యాల : నంద్యాలలో మెడిక్యూర్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ను శనివారం ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవమునకు ముఖ్య అతిథులుగా ఎంపి పోచ బ్రహ్మానంద రెడ్డి,ఎమ్మెల్సీ ఇషాక్ బాషా, చైర్మన్ మాబు నిసా, మార్కెట్ యార్డు చైర్మన్ మహేశ్వర్ రెడ్డి, వైకాపా నాయకులు సూర్యనారాయణ రెడ్డి, ఎమ్మెల్సీ ఎన్ఎండి ఫారూఖ్,ఐఎంఎ ఏపీ స్టేట్ ప్రెసిడెంట్ డాక్టర్ రవికృష్ణ, డాక్టర్ జఫ్ఫుల్ల, డాక్టర్ మధుసూదన్ రెడ్డి, విజయభాస్కర్ రెడ్డి, డాక్టర్ సోమశేఖర్ రెడ్డి, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మెడిక్యూర్ హాస్పిటల్స్ కన్సల్టెంట్ డాక్టర్ ఉదయబిందు, డైరెక్టర్స్ డాక్టర్ సునీల్ బాబు, మాసుల్దార్ అబ్దుల్ రహిమాన్, రాఘవేంద్ర, మాట్లాడుతూ మా హాస్పిటల్లో కార్డియాలజీ, పీడియాట్రిక్,ఆర్థోపెడిక్, యురాలజీ, జనరల్ సర్జరీ న్యూరాలజీ, మొదలగు విభాగాలు కలవని, అతి తక్కువ ఖర్చుతో పేదలకు,పరిసర ప్రాంతప్రజలకు వైద్యం అందించుటకు 24 గంటలు సిద్ధంగా ఉన్నామని తెలిపారు.

ఆర్టీసీ స్లీప్ వర్కర్స్‌కి వేతనాలు పెంచాలి

విశాలాంధ్ర - నంద్యాల : ఆర్టీసీ స్లీప్ వర్కర్లకి వేతనాలు పెంచాలని ఎఐటీయుసి నాయకులు డిమాండ్ చేశారు. నంద్యాల ఆర్టీసీ బస్టాండ్ లో స్లీప్ వర్కర్లను కలిసిన ఆయన మాట్లాడుతూ ఆర్టీసీ స్లీప్ వర్కర్స్ 20 సంవత్సరాల నుంచి అక్కడ పనిచేస్తున్నారని, వారికి పనికి తగ్గ వేతనం ఇవ్వడం లేదన్నారు. ఆర్టీసీ స్లీప్ వర్కర్స్ చేత గొడ్డు చాకిరి చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. స్లిప్ వర్కర్స్ కి కేవలం 5000 నుంచి 6000 వరకే వారికి అకౌంట్లో జమవుతుందని, కానీ ఆ వేతనాలు ఎవరు వేస్తున్నారో కూడా తెలియని దుస్థితి ఏర్పడిందని తెలియజేశారు.జీవో నెంబర్ 549 ప్రకారం స్లిప్ వర్కర్స్ కి 16000 వేల వేతనం చెల్లించాలని ఉంది కానీ నంద్యాల ఆర్టీసీ బస్టాండ్ లో పనిచేస్తున్న స్లీప్ వర్కర్స్‌కి అరకొర జీతం ఇస్తూ చేతులు దులుపు కుంటున్నారని ఆరోపించారు. వెంటనే ఆర్టీసీ స్లీప్ వర్కర్స్ కి వేతనాలు పెంచి సిఎం జగన్ చెప్పినట్లు కాంట్రాక్టు వర్కర్స్ కి పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ స్లిప్ వర్కర్ యూనియన్ నాయకులు మరియమ్మ, చిన్నా మరియమ్మ, మేరీ, మదమ్మ, లక్ష్మీదేవి, సుంకన్న, సుగాన్నమ్మలు పాల్గొన్నారు.

5న మెట్టుపల్లెకు ఎమ్మెల్యే రాక

విశాలాంధ్ర - అవుకు : బనగానపల్లె శాసనసభ్యుడు కాటసాని రామిరెడ్డి మెట్టుపల్లి లో చేపట్టిన పలు అభివృద్ధి పనులను ప్రారంభించేందుకు ఈనెల 5వ తేదీన వస్తున్నట్లు మెట్టుపల్లి ఉప సర్పంచ్ మేకల వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. ఈ శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గ్రామంలో దాదాపు ఒక కోటి 20 లక్షల తో నిర్మించిన సచివాలయ నూతన భవనం, రైతు భరోసా కేంద్రం, జలజీవన్ మిషన్ కింద నిర్మించిన మంచినీళ్ల ట్యాంకు మరియు పైప్లైన్లు, సీసీ రోడ్డును ప్రారంభించనున్నారని తెలిపారు. కావున ఈ కార్యక్రమంలో కాటసాని అభిమానులు వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు.

అంధులకు బాసటగా బిసి రాజారెడ్డి

విశాలాంధ్ర - బనగానపల్లి : బనగానపల్లె పట్టణ మాజీ సర్పంచ్ బిసి రాజారెడ్డి ప్రతినెలా సొంత డబ్బులతో అంధులకు పెన్షన్లు పంపిణీ చేస్తూ వారికి బాసటగా నిలుస్తున్నారు. బీసీ రాజారెడ్డి మాట్లాడుతూ తన తండ్రి కీర్తిశేషులు బిసి గురెడ్డి జ్ఞాపకార్థం 14 ఏళ్ల క్రితం అంధులకు పింఛన్ల పంపిణీ కార్యక్రమం ప్రారంభించడం జరిగిందని తెలిపారు. అప్పటి నుండి నేటి వరకు ప్రతినెలా 1వ తేదీనే క్రమం తప్పకుండా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం నిర్విరామంగా కొనసాగిసున్నామన్నారు. అందులో భాగంగా ఈనెల కొత్తగా ఇద్దరు అంధులకు పెన్షన్లు మంజూరు చేశామన్నారు.శనివారం మెత్తం 162 మంది అందులకు ఒక్కొక్కరికి రూ.500 చొప్పున రూ. 81000 పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. రాజకీయాలకు అతీతంగా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం చేపట్టామన్నారు. ఒక్క బనగానపల్లె నియోజక వర్గం కాకుండా ఉమ్మడి కర్నూలు జిల్లాకు సంబంధించి 100% అంధత్వం ఉండి తనను సంప్రదించిన వారందరికీ పింఛన్లు మంజూరు చేశామన్నారు. దూరప్రాంతాల్లో ఉండి బనగానపల్లెకు రాలేని వారికి మనియార్డర్ ద్వారా పింఛన్ డబ్బులు పంపిస్తున్నామన్నారు. నేటి సమాజంలో అంధులను ప్రోత్సహిస్తూ వారిలో ఆత్మవిశ్వాసం నింపాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ యువనాయకుడు కాట్రెడ్డి మల్లికార్జునరెడ్డి, మహేశ్వరరెడ్డి, బలరామయ్య తదితరులు పాల్గొన్నారు.

భ్రమరాంబా దేవికి శాకంబరీ అలంకారం

విశాలాంధ్ర - శ్రీశైలం : ప్రముఖ శైవ క్షేత్రంగ విరజిలుతున్న శ్రీశైల మహా క్షేత్రంలోని భ్రమరాంబా దేవి అమ్మవారికి ఆషాడ పౌర్ణమి పురస్కరించుకొని సోమవారం నాడు భ్రమరాంబ దేవి అమ్మవారికి శాకంబరీ ఉత్సవాన్ని నిర్వహించేందుకు దేవస్థానం వారు ఏర్పాట్లు చేశారు. పౌర్ణమి రోజు అమ్మవారి ఆలయము ఆలయ ప్రాంగణము అంకాలమ్మ దేవి అమ్మవారికి సప్త మాతృకలకు కూరగాయలతో పలు రకాల ఆకుకూరలతో అలంకరించి శాకంబరీ ఉత్సవాన్ని నిర్వహించనున్నట్లు ఈవో ఎస్ లవన్న తెలిపాడు.

5న సామాజిక బహిరంగ సభ

విశాలాంధ్ర - అవుకు : ఈనెల 5వ తేదీన సామాజిక బహిరంగ సభను నిర్వహించనున్నట్లు మండల అభివృద్ధి అధికారి వెంకటేశ్వర్ రెడ్డి శనివారం అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని 19 గ్రామ పంచాయతీలలో 01.04.2022 నుండి 31.03.2023 వరకు జరిగిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనుల ద్వారా జరిగిన పనులపై సామాజిక తనిఖీ 16వ విడతగా జరుగుతుందని ఈ సామాజిక తనకి ఈ నెల నాలుగో తేదీ వరకు జరుగుతుందని అన్నారు. ఈ సామాజిక తనిఖీలు గుర్తించిన అంశాలపై ఐదవ తేదీ బుధవారం సామాజిక బహిరంగ సభ మండల పరిషత్ కార్యాలయ ఆవరణంలో జరుగుతుందని అన్నారు. ఉపాధి హామీ పనులు మరియు దాని అనుబంధ శాఖలైన పంచాయతీరాజ్, గ్రామీణ నీటిపారుదల శాఖ, సర్వ శిక్ష అభియాన్ శాఖలకు సంబంధించిన పథకములపై సామాజిక తనకి కార్యక్రమం పై బహిరంగ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు.

బస్సు, ద్విచక్ర వాహనం ఢీ...వ్యక్తికి గాయాలు

విశాలాంధ్ర - చాగలమర్రి : మండలంలోని చిన్నబోధనం సమీపం లో రహదారి క్రాస్ వద్ద ఆళ్లగడ్డ ఐడీఎస్ ప్రైవేటు పాఠశాల బస్సు, ద్విచక్రవాహనం ఢీకొన్న ఘటనలో ఆళ్లగడ్డ మండలంలోని మిట్టపల్లె గ్రామానికి చెందిన ఓబులేసు తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు తెలిపిన వివరాల మేరకు మిట్టపల్లె గ్రామానికి చెందిన ఓబులేసు మరో వ్యక్తి ద్విచక్ర వాహనంపై మండలంలోని నేలంపాడుకు వెళుతుండగా ఆళ్లగడ్డ వైపు నుంచి వస్తున్న ప్రైవేటు స్కూల్ బస్సు ఢీకొంది. దీంతో ద్విచక్రవాహనంలోని ఓబులేసు తీవ్రంగా గాయపడ్డారు. ఆళ్లగడ్డ 108 వాహనంలో క్షతగాత్రున్ని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

వక్ఫ్ ఆస్తులను పరిరక్షించండి

విశాలాంధ్ర - నంద్యాల : జిల్లాలో అన్యాక్రాంతమైన వక్ఫ్ ఆస్తులను స్వాధీనం చేసుకొని మైనార్టీ సంక్షేమానికి ఉపయోగించాలని, నూనెపల్లె జామియా మసీదుకు చెందిన వక్ఫ్ భూములను అధికారులు పరిరక్షించేందుకు వచ్చినందుకు స్వాగతిస్తున్నామని నంద్యాలలోని వక్ఫ్ భూములు సర్వే నెంబర్లతో సహా అధికారులకు ఇస్తున్నామని వాటిని కూడా పరీక్షించాలని సీపీఐ అనుబంధ సంఘమైన ఇన్సాఫ్ కమిటీ ఆధ్వర్యంలో వక్ఫ్ టాస్క్ పోర్స్ ఆఫీసర్ మసూద్ ఇబ్రహీమ్, మైనార్టీ సంక్షేమశాఖ అధికారి సబీహా పర్వీన్ లకు డిమాండ్ తో కూడిన వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇన్సాఫ్ కమిటీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎస్. బాబావకృద్దీన్, ఇన్సాఫ్ రాష్ట్ర సమితి సభ్యులు జైలాని భాష, ఇన్సాఫ్ నాయకులు కలాం భాష, మాబు, మధుబాష పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇన్సాఫ్ కమిటీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎస్. బాబాపకృద్దీన్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తన తండ్రి దివంగత ముఖ్యమంత్రి వైస్ రాజశేఖర్ రెడ్డి ఆశయాలను తూట్లు పొడుస్తూ కోనేరు రంగారావు కమిటీ సిఫార్సులను అమలులో రాకుండా చూస్తున్నాడని, రాష్ట్రంలో వక్ఫ్ భూములలో మైనారిటీలకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని సిఫార్సు ఉన్నా అమలు చేయకపోగా వక్ఫ్ భూములన్ని కబ్జాలకు గురవుతున్నా పట్టించుకోకపోవడం విచారకరమన్నారు. నంద్యాల జిల్లాలో వేలకోట్ల రూపాయలు విలువ చేసే వక్ఫ్ బోర్డు భూములన్ని ఎవరు అధికారంలో ఉంటే ఆ పార్టీ నాయకులు భూములను కబ్జా చేస్తున్నారని నూనెపల్లి జామీయ మసీద్ వక్ఫ్ భూములను అధికార, ప్రతిపక్ష ఇరుపార్టీల నాయకులు కబ్జాలు చేసారని, అధికారులు స్పందించి ఆక్రమణలను నిలిపివేసి స్వాధీనం చేసుకున్నందుకు హర్షిస్తున్నామని, ఇంకా పట్టణ చుట్టు పక్క ప్రాంతంలో వందల ఎకరాలు వక్ఫ్ భూములు వున్నా వక్ఫ్ అధికారులుపట్టించుకోకపోవడం వల్ల అన్యాక్రాంతామయ్యాయని వాటి వివరాలు సర్వే నెంబర్‌తో సహా ఇవ్వడం జరిగిందని వెంటనే అధికారులు వాటిని పరిశీలించి వక్ఫ్ భూములను పరిశీలించి స్వాదినం చేసుకొని మైనారిటీ ప్రజల సంక్షేమానికీ ఉపయోగించాలని లేని పక్షంలో ఇన్సాఫ్ కమిటీ ఆదర్యంలో మైనారిటీ ప్రజలను సమీకరించి వక్ఫ్ భూములను ఇండ్ల స్థలము లకు పోరాటాలు నిర్వహించి ఇల్లు నిర్మించేంతవరకుఅండగా ఉంటామని హెచ్చరించారు.

సమస్యలను అధికారుల దృష్టికి తీసుకునిపోవాలి

విశాలాంధ్ర - వెలుగోడు : ప్రజల నుంచి ఎన్నికయిన నాయకులు ప్రజల కోసం పనిచేయాలని , వారి సమస్యలను అధికారుల దృష్టి కి తీసుకుని పోవాలని ఎంపిపి లాలం రమేష్ అన్నారు. వెలుగోడు గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణంలో సర్పంచ్ జయపాల్ అధ్యక్షతన శనివారం గ్రామసభ నిర్వహించారు.ఎంపిపి మాట్లాడుతూ20 మంది వార్డు మెంబర్లు ఉంటే 10మంది కూడా హాజరు కాలేదని, వాలింటీర్లు 120 మంది ఉంటే ఇద్దరే రావడం వల్ల వారికి సమావేశాల పట్ల, అధికారుల పట్ల ఏ మాత్రం శ్రద్ద ఉందో అర్థం చేసుకోవచ్చు అన్నారు.వీధి లైట్లు పగలు కూడా అలాగే వెలుగుతుంటాయని, పంచాయతీకి భారం పడకుండా సిబ్బందితో పాటు , ప్రజలు కూడా బాధ్యత వహించాలన్నారు. వైస్ ఎంపిపిలు నసరుద్దీన్, శంకర్ నాయక్, ఎంపిటిసి చాంద్ బాషా, వైసీపీ నాయకులు రామ్మోహన్ రెడ్డి తెలుగు రమణ సచివాలయం ఉద్యోగులు, పంచాయతీ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

బ్యాడ్మింటన్ క్రీడా పోటీల్లో బహుమతి ప్రధానోత్సవం

విశాలాంధ్ర - నంద్యాల : ఎస్పీవై రెడ్డి ఆగ్రో ఇండస్ట్రీస్ లిమిటెడ్ వారి సౌజన్యంతో గత రెండు రోజులుగా నంది పైప్స్ బ్యాడ్మింటన్ అకాడమీ నంద్యాలలో ఉమ్మడి కర్నూలు జిల్లా బ్యాడ్మిం టన్ పోటీల బహుమతి ప్రధానోత్సవానికి ముఖ్యఅతిథిగా నంది గ్రూప్ ఆఫ్ కంపెనీస్ అధినేత్రి సుజల, దిశ డీఎస్పీ పి. మారుతీరావు, తహసిల్దార్ డి.రవికుమార్, ఏపి బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు కె.వంశీధర్ హాజరయ్యారు. సుజల మాట్లాడుతూ ఈ పోటీలలో గెలిచిన క్రీడాకారులు రాష్ట్ర స్థాయి పోటీలలో మంచి ప్రతిభ కనపరిచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావాలన్నారు. వంశీధర్ మాట్లాడుతూ గెలుపొందిన క్రీడాకారులకు కర్నూలు జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని, గెలుపొందిన క్రీడాకారుల వివరాలు ప్రకటించారు.రాష్ట్ర స్థాయి పోటీల వివరాలు ఏపి బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు ముక్కాల ద్వారా కనాథ్, అంకమ్మ చౌదరి రాష్ట్ర స్థాయి పోటీల క్యాలెండర్ విజయవాడ లో ఆవిష్కరించారని వాటి వివరాలు తెలిపారు. కర్నూలు జిల్లా బ్యాడ్మింటన్ సంఘం ఉపాధ్యక్షులు శేషిరెడ్డి, సంజీవరెడ్డి, నంది సంస్థల సిబ్బంది రామిరెడ్డి, మహేశ్వరరెడ్డి, రామయ్య, కోచ్ నాగార్జున, క్రీడాభిమానులు పాల్గొన్నారు.

అభివృద్ధి వైసీపీ ధ్యేయం

విశాలాంధ్ర- డోన్ : అభివృద్ధి మా ధ్యేయమని ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజారెడ్డి, మున్సిపల్ శాఖ మంత్రి ఆదిములపు సురేష్ అన్నారు. శనివారం డోన్ పట్టణంలో రూ.12 కోట్లతో నిర్మించనున్న రైల్వే అండర్ బ్రిడ్జి పనులకు భూమి పూజ నిర్వహించిన రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్,డోన్‌లో రూ.5.5 కోట్లతో నిర్మించిన కొత్త పురపాలక పరిపాలన భవనాన్ని ప్రారంభించిన మున్సిపల్ శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్, నంద్యాల ఎంపీ పోచ బ్రహ్మానందా రెడ్డిలు ప్రారంభించారు. మంత్రి బుగ్గన మాట్లాడుతూ రాష్ట్రంలో వర్గాన్ని మౌలాలి నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే సీఎం జగన్ అన్నారు ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు డోన్‌లో 2350 కోట్ల రూపాయల నిధులతో అభివృద్ధి పనులు చేపడుతున్న మన్నారు. అభివృద్ధి పనులను చూసి గౌరవ లేక ప్రతిపక్ష పార్టీలు విమర్శలు చేయడం సరికాదన్నారు. నంద్యాల జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కమిషనర్, డైరెక్టర్ పి.కోటేశ్వరరావు, నంద్యాల జిల్లా ఎస్పీ కె.రఘువీర్ రెడ్డి, డోన్ మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్, డోన్ ఎంపీపీ రేగటి రాజశేఖర్, ఆర్డీవో వెంకటరెడ్డి, విద్యాసాగర్, డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి,తహశీల్దార్ విద్యా సాగర్, మున్సిపల్ కమిషనర్ వెంకట్రామిరెడ్డి, కౌన్సిలర్లు పి. సుంకయ్య, కోఆప్షన్ మెంబెర్ మున్నీ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు క్రాప్ట్ ఇన్సూరెన్స్ మంజూరు

విశాలాంధ్ర - నందికొట్కూరు : నందికొట్కూరు మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన రైతులకు ఖరీఫ్ 2022 సంవత్సరానికి సంబంధించిన క్రాప్ట్ ఇన్సూరెన్స్ మంజూరు కావడం జరిగిందని మండల వ్యవసాయ అధికారి షేక్షావలి శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ క్రాప్ట్ ఇన్సూరెన్స్ మనకు ఈల్డ్ బేసిడ్ కింద రావడం జరిగిందని మొత్తం మండలంలో 1381 మంది రైతులకు గాను రూ1,27,67,098/మంజూరు కావడం జరిగింది అన్నారు. ఈ అమౌంట్ రైతులకు సంబంధించిన వారి వారి బ్యాంకు ఖాతాలలో జమ అవుతుందని ఆయన తెలిపారు.

క్షయ వ్యాధిని అరికట్టుటలో మీ వంతు కృషిని చేయాలి

విశాలాంధ్ర - ఆత్మకూరు రూరల్ : శనివారం ఆత్మకూరు మండల పరిధిలోని అమలాపురం గ్రామంలోని ఎంపీపీ ఎలిమెంటరీ స్కూల్‌లో నంద్యాల జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ మరియు నంద్యాల జిల్లా అడిషనల్ డీఎం అండ్ హెచ్ఓ, నంద్యాల జిల్లా లెప్రసీ ఎయిడ్స్ టీ బి ఆఫీసర్ డాక్టర్ శారద భాయ్ మరియు నంద్యాల జిల్లా న్యూక్లియస్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ చంద్రశేఖర్ గారి ఆదేశాల మేరకు అమలాపురం గ్రామం నందు గల ఎంపీపీ స్కూల్ లో హెడ్మాస్టర్ జాకీర్ హుస్సేన్ టీచర్లు హబీబ్ భాషా విజయ్ కుమార్ ల ఆధ్వర్యంలో స్కూల్ విద్యార్థులకు సీనియర్ ట్రీట్మెంట్ సూపర్వైజర్ కల్లూరి పెద్ద మస్తానయ్య మరియు సీనియర్ ల్యాబ్ సూపర్వైజర్ సౌజన్య రాణి కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ హెల్త్ వెల్నెస్ సెంటర్ కృష్ణాపురం రజిత గారు క్షయ వ్యాధిపై అవగాహన మీ చెల్లెలు తమ్ముడు పుట్టినప్పుడు వెంటనే బీసీజీ టీకాను వేయించమని అదేవిధంగా ఇంట్లో లేదా పక్క ఇండ్లలో గల వారికి రెండు వారాల నుంచి దగ్గుతో కూడిన గల్లా వస్తూ ఉంటే మీ టీచర్ గారికి తెలియజేయాలని ఆ విధంగా తెలిస్తే గళ్ళతో బాధపడే వారికి గల్ల పరీక్ష ఆశా ద్వారా చేయించి క్షయ వ్యాధి నిర్ధారణ మెడికల్ ఆఫీసర్ పీహెచ్సీ బైర్లూటి ఆత్మకూరు నందు నిర్ధారణ అయిన వెంటనే డాట్స్ ద్వారా మందులు ఇవ్వడం జరుగుతుందని ఇంటెన్స్ పేస్ 56 రోజులు మాత్రులు మింగిన వెంటనే గళ్ళ పరీక్ష చేయించాలని తర్వాత కంటిన్యూషన్ ఫేస్ నందు 112 రోజులు రోజులు మందులు మింగిన తర్వాత గళ్ళ పరీక్ష చేయించుకుని పూర్తిగా క్షయ నయం అవుతుందని తెలిపినాము క్షయవ్యాధిగ్రస్తుని మందులు వాడకుండా వదిలి పెడితే మరొక పది ఐదు మంది క్షయ వ్యాధిగ్రస్తులు తయారవుతారని గ్రామం మొత్తం క్షయ వ్యాధి రాకుండా కాపాడుటలో భావిభారత పౌరులు అయిన మీరు క్షయ వ్యాధిని అరికట్టులో మీ వంతు కృషిని చేయాలని తెలిపారు.

ఘనంగా ఎమ్మెల్యే పుట్టినరోజు వేడుకలు

విశాలాంధ్ర - ఆత్మకూరు టౌన్ : పట్టణంలోని మార్కెట్ యార్డ్ ఆవరణంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ బాలస్వామి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి పుట్టినరోజు సందర్భంగా భారీ ఎత్తున కేక్ కటింగ్ చేయడం జరిగింది. ఒక్కసారిగా నాయకులు కార్యకర్తలు జై శిల్పా అన్న జై జై శిల్పన కేరింతలతో ఆ ప్రాంతమంతా ఆనందోత్సవంలో రంగ రంగ వైభవంగా శిల్పా అన్న జన్మదిన వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమంలో వైసీపీ పార్టీ మండల అధ్యక్షులు డి.రాజమోహన్ రెడ్డి, పార్టీ టౌన్ ప్రెసిడెంట్ సయ్యద్ మీర్, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్, గ్రామాల సీనియర్ నాయకులు, పట్టణ కౌన్సిలర్లు, వార్డు ఇన్చార్జులు రైతులు పాల్గొన్నారు.

: పట్టణంలోని నంద్యాల టర్నింగ్ లో గల రైతు సేవా సంఘం ఆధ్వర్యంలో శిల్పా చక్రపాణి రెడ్డి 60వ జన్మదిన వేడుకలు జరుపుకోవడం జరిగింది. వైకాపా నాయకులు మోమిన్ మునీర్ బాషా, రైతు భరోసా చైర్మన్ బైరాపురం బాషా కెక్ కట్ చేసి ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఎమ్మెల్యే శిల్ప చక్రపాణి రెడ్డి శ్రీశైలం నియోజకవర్గ ప్రజల ఆశీస్సులతో సుఖ సంతోషాలతో ఉండాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో టైగర్ బాబు, నశం జబ్బార్, నజ్మొద్దీన్, లింగమూర్తి, ఆనందరావు, షేక్ అబ్దుల్ రసూల్, రాజమాత్ ఇబ్రహీం, రైతులు పాల్గొన్నారు.

పదవి విరమణ ప్రతి ఉద్యోగికి సహజం

విశాలాంధ్ర - చాగలమర్రి : ఉద్యోగంలో చేరి విధులు నిర్వహించే ప్రతి ఒక్కరికి పదవి విరమణ అనేది సహజమని విద్యుత్ ఏడిఈ సుబ్రమాణ్యం అన్నారు. చాగలమర్రిలోని విద్యుత్ సబ్ స్టేషన్లో లైన్‌మెన్‌గా విధులు నిర్వహించి జూన్ 30 నాడు పదవి విరమణ చేసిన రమణారెడ్డికి ఆత్మీయ వీడ్కోలు సమావేశాన్ని కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏడిఈ మాట్లాడుతూ విధి నిర్వహణలో రమణారెడ్డి సేవలు చిరస్మరణీయమని ఆయన కొనియాడారు.అనంతరం ఏడిఈ సుబ్రమాణ్యం, ఏఈలు షాజహాను,గుర్రప్ప,రాఘవేంద్రారెడ్డిలు పదవీ విరమణ చేసిన రమణారెడ్డి దంపతులను శాలువలు,పూలమాలలతో ఘనంగా సన్మానించారు.అలాగే సిబ్బంది కూడా ఘనంగా సన్మానించారు.

సబ్సిడీపై కంది విత్తనాలు పంపిణీ

విశాలాంధ్ర - మిడుతూరు : మండల పరిధిలోని తిమ్మాపురం గ్రామంలోని రైతు భరోసా కేంద్రం నందు ప్రభుత్వం అందించిన కంది విత్తనాలను సబ్సిడీపై రైతులకు సర్పంచ్ చింతకుంట నాగస్వామి రెడ్డి ఆధ్వర్యంలో రైతులకు పంపిణీ చేశారు. శనివారం తిమ్మాపురం మరియు బైరాపురం గ్రామాలకు 8 క్వింటాళ్లు దాదాపు 200 బ్యాగులు కంది విత్తనాలు ప్రభుత్వం నుంచి రైతులకు సబ్సిడీపై రావడం జరిగిందని అధికారులు తెలిపారు. రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఫరీద్ అహ్మద్, గ్రామ అగ్రికల్చర్ అసిస్టెంట్ వెంకటేశ్వర్లు, రైతులు, సచివాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

విశాలాంధ్ర - పాణ్యం : అర్హత ఉండి ఏ కారణం చేతనైనా పథకాలు అందని లబ్ధిదారులను గుర్తించి వారికి సంక్షేమ పథకాలను అందజేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జగనన్న సురక్ష కార్యక్రమాన్ని తీసుకొచ్చారని ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని ఒకటవ గ్రామ సచివాలయ పరిధిలో జగన్ సురక్ష కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి చేతులమీదుగా లబ్ధిదారులకు సర్టిఫికెట్లను అందజేయడం జరిగింది. ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి మాట్లాడుతూ అర్హతే ప్రామాణికంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించిన ఘనత ముఖ్యమంత్రి జగనన్నకే దక్కుతుందన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమం నెలరోజుల పాటు నిర్వహించడం జరుగుతుందని,11 రకాల సేవలను ఉచితంగా అందించడం జరుగుతుందన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమాన్ని అర్హులైన వారందరూ సద్వినిగం చేసుకోవాలని అన్నారు. సీఎంజగన్మోహన్‌రెడ్డి కుల మతాలకు అతీతంగా అర్హులైన ప్రతి పేదవాడికి సచివాలయ వ్యవస్థ, వాలంటీర్ల ద్వారా పారదర్శకంగా సంక్షేమ పథకాలను అందిస్తున్నారన్నారు.ఎంపీపీ హుస్సేన్‌బీ, వైస్ ఎంపీపీ వెంకటేశ్వర్లు, పార్వతమ్మ, మండల కో ఆప్షన్ సభ్యులు జాకీర్ భాష,సర్పంచ్ మేకల పల్లవి, ఎంపీడీవో దస్తగిరి, తాహసిల్దార్ మల్లికార్జున రెడ్డి,వైసిపి నాయకులు సూర్యనారాయణ రెడ్డి,కరుణాకర్ రెడ్డి,చందమామ బాబు, ఎంపీటీసీలు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

బనగానపల్లి : మండల పరిధిలోని పాతపాడు యాగంటిపల్లె గ్రామాలలో జగనన్న సురక్ష కార్యక్రమానికి శనివారం వేరువేరుగా ఎంపీడీవో శివరామయ్య, డిప్యూటీ ఎమ్మార్వో కిషోర్ కుమార్ రెడ్డి, ఎస్సై వీరాంజనేయులు, నంద్యాల జిల్లా యువజన సంఘం అధ్యక్షులు గుండం నాగేశ్వర్ రెడ్డి వేరువేరుగా ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాలను ఉచితంగా అందజేయడం జరిగింది.మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమం ఈ నెల ఒకటి నుండి 25రోజులపాటు నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పథకాలలో ఎంతో మంది అర్హత కలిగిన వారు లబ్ధిదారులుగా గుర్తించబడతారన్నారు. ప్రజలకు ఉపయోగపడే ఇంటిగ్రేటెడ్ సర్టిఫికెట్, బర్త్, ఇన్కమ్, మ్యారేజ్ సర్టిఫికెట్, కొత్త రేషన్ కార్డు, రేషన్ కార్డు విభజన, ఆధార్ లో మొబైల్ నెంబర్ అప్డేట్ వంటి సేవలు ఈ సురక్ష కార్యక్రమంలో ఉచితంగా ఇస్తారన్నారు.గ్రామ ప్రజలు సచివాలయ ఉద్యోగులు ,వార్డు వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

నందికొట్కూరు : పట్టణంలో ఒకటి, రెండు వార్డులలో ఏర్పాటు చేసినటువంటి జగనన్న సురక్ష కార్యక్రమానికి శనివారం వేరువేరుగా ఎమ్మెల్యే ఆర్థర్, మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి హాజరై లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాలను అందజేయడం జరిగింది. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమం నేటి నుంచి నెల రోజులపాటు నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పథకాలలో ఎంతోమంది అర్హత కలిగిన వారు లబ్ధిదారులుగా గుర్తించబడతారన్నారు. ప్రజలకు ఉపయోగపడే ఇంటిగ్రేటెడ్ సర్టిఫికెట్, బర్త్, ఇన్కమ్, మ్యారేజ్ సర్టిఫికెట్, కొత్త రేషన్ కార్డు, రేషన్ కార్డు విభజన, ఆధార్‌లో మొబైల్ నెంబర్ అప్డేట్ వంటి సేవలు ఈ సురక్ష కార్యక్రమంలో ఉచితంగా ఇస్తారన్నారు. మున్సిపల్ కమిషనర్ కిషోర్, మేనేజర్ మంజునాథ గౌడ్, కౌన్సిలర్లు చిన్నరాజు, మొల్ల జాకీర్ హుస్సేన్, ధర్మారెడ్డి, చాంద్ భాషా ,వార్డు ఇన్చార్జి రామకృష్ణ, సింగిల్ విండో చైర్మన్ ఉశనయ్య, అర్బన్ సీఐ విజయభాస్కర్,సచివాలయఉద్యోగులు,వార్డువాలంటీర్లుపాల్గొన్నారు.

జూపాడుబంగ్లా : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సారాధ్యంలో అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలు ప్రజలకు దగ్గరకు చేరవేర్చడమే జగనన్న సురక్షత లక్ష్యం అని జడ్పిటిసి పోచ జగదీశ్వర్ రెడ్డి అన్నారు.శనివారం తర్తూరు గ్రామంలో సర్పంచ్ పీఎం నాగిరెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన జగనన్న సురక్ష పథకం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జడ్పిటిసి పోచ జగదీశ్వర్ రెడ్డి, ఎంపీపీ సువర్ణమ్మ హాజరయ్యారు. తహసిల్దార్ పుల్లయ్య యాదవ్, ఇన్చార్జి ఎంపీడీవో సుబ్రహ్మణ్య శర్మ, ఎంఈఓలు శ్రీనివాసులు, తిమ్మారెడ్డి, ఏపీవో గౌరీ బాయ్, ఏవో కృష్ణారెడ్డి, ఎంపీపీ సువర్ణమ్మ ,వైస్ ఎంపీపీ తోకల కృష్ణారెడ్డి వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షులు నాగార్జున రెడ్డి తిరుమలేష్ రెడ్డి , వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.

సమస్యలను జిల్లా అధికారులకు నివేదిస్తాం

విశాలాంధ్ర - కౌతాళం : ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నెలకొన్న సమస్యలపై ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి సహకారంతో జిల్లా ఉన్నత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించే విధంగా కృషి చేస్తానని మండల అధ్యక్షుడు అమరేష్ అన్నారు. శనివారం సాయంత్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సందర్శించి సమస్యలపై వైద్యురాలు పావనితో చర్చించారు. ఆరోగ్య కేంద్రంలో రోగుల బంధువులకు నిరీక్షణ స్థలం లేదని అలాగే సిబ్బందితో సమావేశం ఏర్పాటు కోసం ప్రత్యేక గది లేదని మండల అధ్యక్షుడు దృష్టికి వైద్యురాలు తీసుకువచ్చారు. అమరేశ్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల నుండి కాన్పులకు వచ్చే మహిళలకు అందుబాటులో ఉండి సరైన వైద్యం అందించాలని సూచించారు.మండల ఉపాధ్యక్షులు బుజ్జి స్వామి, కో ఆప్షన్ నెంబర్ మహబూబ్ సాబ్, ఎంపీడీవో సుబ్బరాజు, సర్పంచ్ పాల్ దినాకర్, నాయకులు సమద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు జబ్బు చేస్తే డాక్టర్లు, సమాజానికి జబ్బు చేస్తే కమ్యూనిస్టులే ఆధారం

విశాలాంధ్ర - కర్నూలు వైద్యశాల : డాక్టర్స్ డే సందర్భంగా శనివారం ఉదయం స్థానిక కార్మిక కర్షక భవన్లో సుందరయ్య స్ఫూర్తి కేంద్రం ఆధ్వర్యంలో వైద్యులకు అభినందన సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సుందరయ్య స్ఫూర్తి కేంద్రం చైర్మన్ కె.ప్రభాకర్ రెడ్డి అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా సెయింట్ జోసెఫ్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ శౌరిల్ మరియు భారత్ ఆగ్రో ఏజెన్సీస్ అధినేత ప్రముఖ వ్యాపారవేత్త వాహిద్ హుస్సేన్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో సుందరయ్య స్ఫూర్తికి కేంద్రం నిర్వహించే సేవా కార్యక్రమాల్లో తాము కూడా పాల్గొని ప్రత్యక్షంగా సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఇటువంటి మంచి సేవా కార్యక్రమాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. కోవిడ్ సందర్భంలో సుందరయ్య స్ఫూర్తి కేంద్రం నిర్వహించిన సేవా కార్యక్రమాలు చాలా అభినందనీయమన్నారు. తర్వాత డాక్టర్ టీ.వినోద్, డాక్టర్ నాగభూ షణం, డాక్టర్ భరత్‌లు మాట్లాడుతూ సుందరయ్య స్ఫూర్తి కేంద్రం వారు ఉచిత మెడికల్ సేవా కార్యక్రమాలకు ఎప్పుడు ఆహ్వానించిన మేము ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామన్నారు.కోవిడ్ సమయంలో సేవలందించిన వైద్యులకు సుందరయ్య స్ఫూర్తి కేంద్రం ఆధ్వర్యంలో శాలువా, మెమెంటోలతో ఘనంగా సత్కరిం చారు.డాక్టర్ సంధ్య, డాక్టర్ పర్వీన్, డాక్టర్ భావన కుమార్, సుందరయ్య స్ఫూర్తి కేంద్రం కన్వీనర్ జె.ఎన్.శేషయ్య ,మహిళా సంఘం రాష్ట్ర నాయకురాలు పి.నిర్మల ఐద్వా జిల్లా కార్యదర్శి అలివేలు, మెడికల్ రెప్ యూనియన్ నాయకులు ప్రసాద్ శర్మ ,ఖలీల్ పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన ఏడి

విశాలాంధ్ర హొళగుంద : హొలగుంద జిల్లా పరిషత్ హై స్కూల్లో శుక్రవారం రోజున విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందలేదన ఏఐఎస్ఎఫ్ ,టీఎన్ఎస్ఎఫ్కథనం మేరకు జిల్లా కలెక్టర్ ఆదేశాలు మేరకు హొళగుంద జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాలను తనిఖీ చేసిన జిల్లా డీఈవో కార్యాలయం అసిస్టెంట్ డైరెక్టర్ శ్యామ్యూల్ పాల్ పాఠశాలకు తనిఖీకి వచ్చిన అధికారులతో ఏఐఎస్ఎఫ్ టీఎన్ఎస్ఎఫ్ విద్యార్థి సంఘాల నాయకులు కాసేపు వాగ్వాదానికి దిగారు. నిన్నటి రోజున విద్యార్థులకు భోజనం అందలేదు అని కథనం మేరకు జిల్లా కలెక్టర్ స్పందించి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తాము వచ్చామని జిల్లా ఉన్నంత అధికారులు విద్యార్థి సంఘాల నాయకులకు నచ్చ చెప్పడంతో సద్దుమణిగింది. ఈ సందర్భంగా జిల్లా ఉన్నంత అధికారులకు పాఠశాల సమస్యలపై ఏఐఎస్ఎఫ్ టిఎన్ఎస్ఎఫ్మండల నాయకులు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఉన్నంత అధికారులు ఏఐఎస్ఎఫ్ టిఎన్ఎస్ఎఫ్ విద్యార్థిసంఘాల నాయకులతో మాట్లాడుతూవిద్యార్థులకు మధ్యాహ్న భోజనం ఇంకోసారి ఇలా జరగకుండా చర్యలు తీసుకుంటామని. పాఠశాలలో ఉపాధ్యాయుల కొరతను కొన్ని రోజుల్లో 16మంది ఉపాధ్యాయులను నియమిస్తామని. విద్యార్థులకు త్రాగునీటి సమస్య లేకుండా చూస్తామని. పాఠశాలలో అపరిశుభ్రంగా ఉన్న మైదానాన్ని శుభ్రపరిచే చర్యలు తీసుకుంటామని. జిల్లా కలెక్టర్ గారికి జిల్లా డీఈఓ గారికి దృష్టికి కూడా తీసుకెళ్లి సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి సతీష్‌కుమార్ టీఎన్ఎస్ఎఫ్ మండల కార్యదర్శి మల్లి కార్జున మండల ఉపాధ్యక్షుడు సురేష్ శెట్టి టీడీపీ దిడ్డి తిక్కస్వామి నాయకులు అమీర్ మల్లి తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటుదాం...పర్యావరణాన్ని రక్షిద్దాం

విశాలాంధ్ర - ఆదోని రూరల్ : ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటే పర్యావరణాన్ని రక్షించాల్సిన అవసరం ఎంతైనా ఉందని టిడిపి నియోజకవర్గ మాజీ ఇంచార్జి గుడిసె కృష్ణమ్మ అన్నారు. శనివారం ఆమె జన్మదిన వేడుకల్లో సందర్భంగా వీధిలో మొక్కలు నాట్ ఏ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జన్మదిన, పెళ్లి వేడుకలు పలు రకాల కార్యక్రమాలు నిర్వహించే ముందు మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించుకోవలసిన పరిస్థితిని అణువైతగా మలుచుకోవాలన్నారు. రోజురోజుకే వృక్షాలు అంతరిస్తున్న ఎండలు ప్రతాపన్ని చూపుతున్నాయని ప్రజలు ఎండ తాకిడి నుంచి విముక్తి పొందాలంటే మొక్కలు నాటడమే మార్గమన్నారు. ప్రతి ఒక్కరూ ఏడాదికి ఒక మొక్క నాటి ఆదోనిని సుందరవణంగా ఆకుపచ్చ ఆదోనిగా తీర్చిదిద్దవచ్చు అన్నారు. 2004లో తనను గుర్తించే టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా నిల్చడంతో ఆనాటి నుంచి నేటి వరకు ఆదోని నియోజకవర్గం ప్రజలు ఆడపడుచుగా ఆదరిస్తున్నారని వారికి రుణపడి ఉంటానని అభిప్రాయం చేశారు. ఆదోని ప్రజలకు ఆడబిడ్డగా ఆదేశించడంతో నా జన్మ సుకృతమైందని చెప్పుకొచ్చారు. ముందుగా కృష్ణమ్మ జన్మదిన వేడుకలను వందలాది మంది అభిమానులతో కేక తీసి రైలు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో అభిమానులు పాల్గొన్నారు.

ప్రభుత్వం వ్యవసాయానికి ఎకరాకు 10వేలు పెట్టుబడి సాయంగా ఇవ్వాలి

విశాలాంధ్ర- కర్నూల్ సిటీ : తెలంగాణ ప్రభుత్వం మాదిరిగా ఏపీలోనూ వ్యవసాయానికి ఎకరాకు 10వేల రూపాయలు చొప్పున వ్యవసాయానికి పెట్టుబడి సాయంగా ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.జగన్నాథం పేర్కొన్నారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో వ్యవసాయం చేయడం ఆర్థికంగా రైతులకు భారంగా మారిందన్నారు. పొరుగు రాష్ట్రం వ్యవసాయానికి పెట్టుబడి ఇచ్చి రైతులను ఆదుకుంటుందని, జగన్మోహన్ రెడ్డి రైతు ప్రభుత్వం అని చెబుతూ ప్రతి రైతుకు రోజుకు కేవలం 37రూపాయలు మాత్రమే ఇస్తున్నారని పేర్కొన్నారు. ఇది కూడా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలిపి ఇస్తున్న డబ్బులు రోజుకు రూ 37 రూపాయలు,ఈ డబ్బులతో వ్యవసాయం చేయమని చెప్పడం చాలా దుర్మార్గమన్నారు. 90% సబ్సిడీపై విత్తనాలు ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం డిమాండ్ చేస్తున్నా ముఖ్యమంత్రి పట్టించుకోవడం లేదన్నారు. కూలీల ఖర్చులు పెరిగాయని, కావున ప్రతి రైతుకు జాతీయ ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయంతో అనుసంధానం చేయాలన్నారు.అదేవిధంగా నకిలీ విత్తనాలు, నకిలీ పురుగు మందుల వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని, వీటిని అరికట్టడంలో జిల్లా వ్యవసాయ యంత్రాంగం పూర్తిగా విఫలమైందన్నారు. జిల్లాలో నకిలీ విత్తనాల వ్యాపారం జోరుగా సాగుతుందన్నారు. రైతుకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేయాలన్నారు. ఈ సమస్యల పరిష్కారానికి గ్రామ స్థాయిలో ఈ నెల 3వ తేదీన సచివాలయాల వద్ద ధర్నాలు చేపట్టామని, రాష్ట్రవ్యాప్త ఉద్యమంలో భాగంగా జిల్లాలో జరుగుతున్న ధర్నా కార్యక్రమాల్లో రైతులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

పత్తికొండ : పంట పెట్టుబడి సాయం కింద ఎకరాకు పదివేల రూపాయలు ఇవ్వాలని ఏపీ రైతు సంఘం నియోజకవర్గ అధ్యక్ష, కార్యదర్శులు కారన్న, పెద్ద ఈరన్నలు డిమాండ్ చేశారు. శనివారం మండలంలోని పందికోన, కొత్తపల్లి గ్రామాలలో రైతులను కలుసుకొని కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 90 శాతం సబ్సిడీతో విత్తనాలు, ఎరువులు, పురుగుల మందులు ఇవ్వాలని, పంట పెట్టుబడికి ఎకరాకు పదివేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం తాలూకా ఉపాధ్యక్షులు పెద్ద ముని పాల్గొన్నారు.

ఆదోని రూరల్ : ఏటేటా వ్యవసాయం భారమవుతూ పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు దొరక్క రైతులు అప్పుల పాలవుతున్నారని, పెట్టుబడి సాయం కింద ప్రతి ఏటా తెలంగాణ తరహాలో రూ పదివేలు ఇవ్వాలని ఏపీ రైతు సంఘం సిపిఐ ఆధ్వర్యంలో జీపు జాత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు అజయ్ బాబు, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం పెరుగుతున్న ధరలకు అనుగుణంగా నేటి యువత వ్యవసాయంపై మొగ్గుచూపుకుండా కూలీలుగా మారుతున్నారని తెలంగాణ తరహాలో పెట్టుబడి సాయం అందిస్తే తప్ప వ్యవసాయం అభివృద్ధి చెందే పరిస్థితి లేదని చెప్పుకొచ్చారు. దాదాపు రాష్ట్రంలో 80శాతం మంది వ్యవసాయంపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారని, సొంత భూమి యజమానితో పాటు కౌలు రైతులకు వ్యవసాయ అర్హతలు కల్పించాలని డిమాండ్ చేశారు. జీప్ జాత కార్యక్రమాన్ని మండలంలోని బసాపురం మదిరే మానవాలు కుప్పగల్లు గనే కళ్ళు జాలిమంచి దొడ్డనకేరి కొత్తూరు వివిధ గ్రామాల్లో జీప్ జాత కార్యక్రమాన్ని నిర్వహిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈనెల మూడున సచివాలయాలలో రైతుల ఎదుర్కొంటున్న సమస్యలపై వినతి పత్రాలను సమర్పిస్తున్నట్లు చెప్పుకొచ్చారు.పట్టణ మండల కార్యదర్శిలు సుదర్శన్, కలుబావిరాజు, రైతు సంఘం నియోజకవర్గ కార్యదర్శి ఎల్లప్ప,ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి వెంకన్న, గుడిసె ఈరన్న, భీమన్న కరెంటు ఈరన్న,నంది వాహన రెడ్డి పాల్గొన్నారు.

ఎంపిని కలిసిన పద్మశాలి కార్పోరేషన్ డైరెక్టర్

విశాలాంధ్ర - కర్నూల్ లీగల్ : కర్నూలు పార్లమెంట్ సభ్యులు డాక్టర్ సంజీవ్ కుమార్‌ని తన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలసి రాష్ట్ర పద్మ శాలి కార్పొరేషన్ డైరెక్టర్ గా నియ మించబడ్డ ప్యాల కుర్తి బొడ రమేష్ ఈ సందర్భంగా ఎంపీ కృతజ్ఞతలు తెలిపారు.

ప్యాలకుర్తి బొడ రమేష్ రమేష్ మాట్లాడుతూ రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్‌గా నియమించినందుకు జగన్మోహన్ రెడ్డికి, కర్నూలు ఎంపీ సంజీవ్‌కుమార్‌కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా రాష్ట్రంలో పద్మశాలీలు చేనేతలకు ఆర్థిక రాజకీయ సామాజికంగా ప్రభుత్వం పెద్దపీట వేశారు అని పద్మశాలీలు చేనేతల అభివృద్ధి కృషి చేస్తానని తెలిపారు.

వాతావరణ భీమా మంజూరు

విశాలాంధ్ర - దేవనకొండ : మండలానికి గత ఏడాది ఖరీఫ్ 2022 కు సంబంధించి రూ. 7కోట్లు వాతావరణ భీమా మంజూరైనట్లు ఏఓసురేష్‌బాబు తెలిపారు. వేరుశెనగ పంటకు 9898 మంది రైతులకు రూ. 2.34 కోట్లు, ఉల్లి పంటకు 3131 మంది రైతులకు రూ 4.71 కోట్లు, జొన్న రైతులు ఇద్దరికి రూ. 7వేలు మంజూరు కావడం జరిగిందని ఏఓ సురేష్ బాబు తెలిపారు. త్వరలోనే రైతుల ఖాతాలలో డబ్బులు జమ చేయనున్నట్లు అయన తెలిపారు. పంట కు ఇన్సూరెన్సు మంజూరు కాలేదు.పత్తి పంటకు కూడా ఇన్సూరెన్సు వర్తింప చేయాలాని ఉన్నత అధికారులకు తెలియ చేసినట్లు తెలిపారు. మంజూరు అయిన రైతుల వివరాములను మండలంలోని రైతు భరోసా కేంద్రాలలో జాబితాను ఉంచడం జరిగిందని ఎవరైనా రైతులు వివరములు తప్పుగా ఉంటే రైతు భరోసా కేంద్రాలలో తెలియజేయాలన్నారు.

నగరంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం

విశాలాంధ్ర - కర్నూల్ సిటీ : నగరంలోని వైయస్సార్ సర్కిల్లో జరుగుతున్న రోడ్డు విస్తరణ పనుల దృష్ట్యా పలు ప్రాంతాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఆ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రమేష్, డిఈ రాజా మోహన్ రెడ్డిలు తెలిపారు. పవర్ హౌస్ విభాగం పరిధిలో జూలై 2న ఆదివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఎలక్ట్రికల్ లైన్, పోల్ షిఫ్టింగ్ పనులు చేపడతారని, ఈ కారణంగా బాబు జగ్జీవన్ రామ్ నగర్, గిబ్సన్ కాలనీ, ఈశ్వర్ నగర్, ఎన్ ఆర్.పేట,ఇసీఎం కాంపౌండ్, సంకల్ బాగ్ పరిసరాల ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు వారు తెలిపారు.

ప్రతి ఒక్కరికి ఆదర్శం బిదాన్ చంద్రరాయ్

విశాలాంధ్ర - ఎమ్మిగనూరు టౌన్ : డాక్టర్ బిదాన్ చంద్రరాయ్ ను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని మల్లికార్జున ఆర్థోపెడిక్ హాస్పిటల్ వైద్యులు సి. మల్లికార్జున పేర్కొన్నారు. గూడూరు రహదారిలోని దేవి పాలిక్లినిక్‌లో జాతీయ వైద్యుల దినోత్సవంను ఘనంగా నిర్వహించారు.ఆయన మాట్లాడుతూ వైద్యుడుగా ప్రజలకు ఎన్నో సేవలు అందించారని కొనియాడారు. ప్రతి ఒక్కరు బిదాన్ చంద్ర రాయ్‌ను ఆదర్శంగా తీసుకుని పేదలకు సేవలు అందిం చాలన్నారు. ఆయన జన్మదినం సందర్భంగా డాక్టర్స్ డేను జరుపుకుంటున్నామన్నారు. భారత ప్రభుత్వం ఆయనకు భారతరత్న ఇచ్చిందన్నారు. బిదాన్ చంద్రరాయ్ జననం, మరణం ఒకే కావడం విశేషమన్నారు.సామాజిక వైద్యుల సంఘంఅధ్యక్షులు జాలవాడి శ్రీనివాసులు, యాపిల్ ల్యాబ్ నిర్వాహకులు భీరప్ప, హాస్పిటల్ మేనేజర్ నరసింహులు, బీసీ నేత కామలే గణేష్ తదితరులు పాల్గొన్నారు.

సభ్యత్వం విద్యార్థులకు లాభదాయకం

విశాలాంధ్ర- కర్నూల్ సిటీ : ఐట్రిపుల్‌ఈ సొసైటీలో సభ్యత్వం విద్యార్థులకెంతో లాభదాయకమని జి.పుల్లయ్య ఇంజనీరింగ్ కళాశాల, రవీంద్ర మహిళా ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ జీవిఎం మోహన్ కుమార్ అన్నారు. స్వయంప్రతిపత్తి కలిగిన జి.పుల్లయ్య ఇంజనీరింగ్ కళాశాల, రవీంద్ర మహిళా ఇంజనీరింగ్ కళాశాలలు ఒక అపూర్వ సంఘటనకు వేదిక లయ్యాయి. 1963 లో స్థాపించిన ఐట్రిపుల్‌ఈ సంస్థ విద్యార్థుల విభాగం పలు శాఖలుగా విస్తరించి ఇంజనీరింగ్ విద్యార్థులకు మార్గదర్శకంగా ఉంటోందన్న విషయం విదితమే. కాగా నేడు ఈ రెండు కళాశాలల్లో 22 శాఖలతో ఆ సంస్థ తన కార్యకలాపాలను ప్రారంభించింది. శనివారం స్థానిక రవీంద్ర మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ తారా సాయికుమార్, అనంతపురం విద్యార్థి సహ విభాగం చెయిర్ డాక్టర్ వె.వి. శివారెడ్డిలు హాజరైయ్యారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ జి.వి.యం. మోహన్ కుమార్ మాట్లాడుతూ ఇటువంటి సొసైటీలలో సభ్యత్వం వలన విద్యార్థినీ విద్యార్థులు బయట ప్రపంచంతో కలిసి తమ విజ్ఞానాన్ని పెంపొందించుకునేందుకు దోహదం చేస్తుందన్నారు. డాక్టర్ ఆరా సాయికుమార్ మాట్లాడుతూ దక్షిణ భారత దేశంలో ఎక్కడా లేనంత మంది సభ్యులు ఈ రెండు కళాశాలల్లో ఉండటం చాలా గర్వ కారణం అన్నారు. ఈ కళాశాలల్లో 22 సొసైటీలు, 26 మంది గ్రేడ్యుయేట్ సభులు,124 మంది ప్రొఫెషనల్ సభ్యులు, 716 మంది విద్యార్థినీ విద్యార్థులు సభ్యులుగా ఉండటం ఎంతో గొప్ప విషయం అన్నారు. దీంతో ఎన్నో కార్యక్రమాలు చేపట్టనున్నామనీ, తద్వారా విద్యార్థిలకు ఎంతో ఉపయోగమన్నారు. ఉపయోగమనీ అన్నారు. కంప్యూటర్ సొసైటీ, కమ్యూనికేషన్ సొసైటీ, నానోటెక్నాలజీ సొసైటీ, పవర్ ఎనర్జి సొసైటీ, రోబోటిక్స్ సొసైటీ తదితర 22 సొసైటీలను ప్రారంభించారు. కార్యక్రమంలో డాక్టర్ హరి వర్దంగిని, సందీప్ కుమార్, చతుర్వేది, డాక్టర్ ప్రశాంత్ మిశ్రాలతో పాటు కళాశాలల స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ వై. పాండురంగయ్య, ప్రిన్సిపాల్స్ సి.శ్రీనివాసరావు, కె.ఇ. శ్రీనివాసమూర్తి, డీన్ అడ్మిన్ యం. గిరిధర్ కుమార్, ఐట్రిపుల్‌ఈ ఇంచార్జిలు డాక్టర్ యం. రామ్ ప్రసాదొడ్డి, డాక్టర్ బి. మధుసూధన్ రెడ్డి, జయలక్ష్మిలు పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణం చేపట్టాలి

విశాలాంధ్ర - కర్నూల్ లీగల్ : కర్నూలు మండలంలోని రేమట గ్రామానికి రోడ్డు నిర్మాణం చేపట్టాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రివర్యులు బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డిని రాయలసీమ విద్యార్థి పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు రవికుమార్ గ్రామస్తులు ప్రతాపరెడ్డి, ఎల్లారెడ్డి మదాసి, మదారి కురువ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు సుంకన్న,వినోద్ కుమార్, ఆర్పిఎస్ జిల్లా అధ్యక్షులు అశోక్ లు కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ కర్నూలు మండలంలోని రేమట గ్రామానికి రోడ్డు పూర్తిగా పాడైపోయి మోకాళ్ళ లోతు గుంతలు ఏర్పడి రవాణా వ్యవస్థ పూర్తిగా స్తంభించిపోయిందని గ్రామానికి అంబులెన్స్ సైతం రావడంలేదని రోడ్డు ప్రయాణంలో ప్రమాదాలు జరిగి గ్రామ ప్రజలు మరణించిన పట్టించుకునే నాథులు కరువయ్యారని ఈ విషయమై అధికారులను కలిసిన స్పందన లేదని కావున రేమట గ్రామ రోడ్డు నిర్మాణానికి నిధులు విడుదల చేసి తక్షణమే రోడ్డు నిర్మాణం చేపట్టాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రివర్యులు బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డికి వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు శంకరాచారి వినోద్ కుమార్ వసంత్ కుమార్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

జగనన్న సురక్షను సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర - ఆస్పరి : అర్హులై ఉండి ఏ కారణంతోనైన ఇంకా ఎవరైనా మిగిలిపోతే వారికి కూడా సంక్షేమ పథకాలు అందాలన్న లక్ష్యంతో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని మండల తాసిల్దార్ కుమార స్వామి, సొసైటీ చైర్మన్ కట్టెల గోవర్ధన్, జిల్లా కేడీసీసీ డైరెక్టర్ మూలింటి రాఘవేంద్రలు అన్నారు. శనివారం స్థానిక సచివాలయ కేంద్రం వద్ద సర్పంచ్ మూలింటి రాధమ్మ అధ్యక్షతన జగనన్న సురక్ష కార్యక్రమం క్యాంపును ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుల, మత, వర్గ, పార్టీలకు అతీతంగా లంచాలకు, వివక్షకు తావులేకుండా నూటికి నూరు శాతం సంతృప్తి స్థాయిలో పారదర్శకంగా సంక్షేమ ఫలాలు అందించాలన్నదే జగనన్న సురక్ష కార్యక్రమం ముఖ్య ఉద్దేశమన్నారు. అర్హత ఉండి మిగిలిపోయిన వారికి పథకాల ద్వారా లబ్ధి చేకూర్చేందుకు అన్ని శాఖల అధికారులు కలిసి పని చేయాలన్నారు. సచివాలయాల వద్ద మండల స్థాయి అధికారుల ఆధ్వర్యంలో నిర్వహించే ఈ ప్రత్యేక క్యాంపుల లో అందే వినతులను అత్యంత వేగంగా పరిష్కరించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రత్యేక క్యాంపులలో 11రకాల సర్టిఫికెట్లను ఎలాంటి సర్వీసు చార్జీలను వసూలు చేయకుండా ఉచితంగా అందజేయడం జరుగుతుందన్నారు.లబ్ధిదారులకు సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వెంకటేశ్వరమ్మ, వైకాపా మండల కన్వీనర్ పెద్దయ్య, సొసైటీ సీఈఓ అశోక్, వైకాపా నాయకులు ఎంపిటిసిలు, తిమ్మప్ప,ప్రకాష్, ఈవోఆర్డి నరసింహారెడ్డి, వీఆర్వో హరికృష్ణ నాయక్, వివిధ శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, ప్రజలు పాల్గొన్నారు.

సి.బెళగల్ : ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చిన ఘనత మన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని కోడుమూరు శాసనసభ్యులు జరదొడ్డి సుధాకర్ అన్నారు. శనివారం మండల పరిధిలోని సంగాల గ్రామంలో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా సంఘాల గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే జరదొడ్డి సుధాకర్‌కు ఆ గ్రామ సర్పంచ్ హనుమంతు మరి వైయస్సార్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. అనంతరం జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా లబ్ధిదారులకు వివిధ రకాల కు చెందిన ధ్రువీకరణ పత్రాలను ఎమ్మెల్యే అధికారులు మరియు వైఎస్ఆర్ పార్టీ నాయకులతో కలిసి అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీల మేరకు దాదాపు 95% హామీలు నెరవేర్చిన ఘనత మన వైయస్ జగన్మోహన్ రెడ్డి అని రకరకాల కారణాలతో అర్హత ఉండి కూడా ధ్రువీకరణ పత్రాలను పొందలేని వారికోసం రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రతిష్టాత్మకంగా జగనన్న సురక్ష కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని అర్హత కలిగి ఉన్న అందరికీ సంక్షేమ పథకాలు అందివ్వడమే ఈ జగనన్న సురక్ష లక్ష్యమని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సుధాకర్ తో పాటు సి బెళగల్ మండల వైయస్సార్ పార్టీ నాయకులు సిబి తులసి రెడ్డి, జడ్పిటిసి గిరిజోను, మండల అభివృద్ధి అధికారి ఏసీ రాముడు, సంగాల గ్రామ సర్పంచ్ బి హనుమంతు, మండల వ్యవసాయ అధికారి జి మల్లేష్‌కుమార్,డిప్యూటీ తహసిల్దార్ కృష్ణమూర్తి, ఏపిఎం వెంకటస్వామి, తదితర వైయస్సార్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

దేవనకొండ రూరల్ : రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన జగనన్న సురక్షతో ప్రజా సమస్యలు పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకున్నట్లు వైసీపీ మండల సీనియర్ నాయకులు తెర్నేకల్ మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నాలుగేళ్ల వైసిపి పాలనలో పార్టీలకతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలను అందించిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డితోనే సాధ్యపడిందన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ఆలూరు నియోజకవర్గం పరిధిలోని అన్ని మండలాల్లో బ్యానర్ల రూపంలో ప్రచారం చేయడం జరిగిందన్నారు. ఓవైపు సంక్షేమం మరోవైపు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో వైసిపి ప్రభుత్వం ముందుకు తీసుకెళుతుందన్నారు. గ్రామ సచివాలయ, వాలంటీర్ వ్యవస్థతో ప్రజల గడప వద్దకే అన్ని రకాల సేవలను వైసీపీ ప్రభుత్వం అందిస్తుందన్నారు. ప్రతి ఏటా రైతులకు ఖరీఫ్ సీజన్ ప్రారంభంలో పంట పెట్టుబడులకు రైతు భరోసా, ఉచిత పంటల బీమా ద్వారా పరిహారం అందించిన ఘనత వైసీపీ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. జిల్లాలో పశ్చిమ ప్రాంతంలో వెనుకబడిన ఆలూరు నియోజకవర్గ అభివృద్ధికి, ప్రజా సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానన్నారు. దేవనకొండ మండలంలో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం వైసిపి పార్టీ పెద్దల దృష్టికి తీసుకెళ్లి వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు.

కర్నూల్ లీగల్ : చిన్నటేకూరు, మార్కాపురం జగనన్న సురక్ష కార్యక్రమంలో పాల్గొన్న తాసిల్దార్ రమేష్ బాబు, మండల అధికారి రమణమూర్తి పాణ్యం నియోజవర్గ పరిధిలోని కల్లూరు మండలంలో చిన్నటేకూరు, మార్కాపురం గ్రామంలో నిర్వహించిన జగనన్న సురక్షా ప్రోగ్రాం నందు తాసిల్దార్ రమేష్‌బాబు మండల అధికారి రమణమూర్తి శనివారం గ్రామాల్లో ప్రజలకు జగనన్న సురక్ష ప్రోగ్రాంలో ఇన్కమ్, క్యాస్ట్, రేషన్ కార్డు మార్పులు, చేర్పులు, హౌసింగ్, తదితర అంశాల పైన గ్రామంలో 1250 అప్లికేషన్లు వచ్చేయన్నారు వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి లచ్చప్ప, మార్కాపురం సర్పంచ్ మద్దిలేటి, చిన్న టేకురు సర్పంచ్ లక్ష్మన్న, మండలాధికారి రవి కిషోర్, భూపాల్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పెద్దకడబూరు : జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ శ్రీనివాసరావు, తహసీల్దార్ వీరేంద్ర గౌడ్ కోరారు. శనివారం మండల పరిధిలోని దొడ్డిమేకల, బసలదొడ్డి గ్రామాల్లో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలోని వాలంటీర్లు, గృహసారథులు ప్రతి ఇంటికి వెళ్లి ఏవైనా సమస్యలు ఉంటే గుర్తించి అధికారుల దృష్టికి తెస్తారు. గ్రామంలో కుల, ఆదాయ, ధృవీకరణ పత్రాలు, 1బి, అడంగల్ పత్రాలను తహసీల్దార్ వీరేంద్ర గౌడ్, ఎంపీడీఓ శ్రీనివాసరావు, డిప్యూటీ తహసీల్దార్ మహేష్ ఈఓఆర్డి జనార్ధన్ లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు శివరామిరెడ్డి, యంకప్ప స్వామి తదితరులు పాల్గొన్నారు.

నాణ్యత లోపించిన స్కూల్ బ్యాగులు పంపిణీ

విశాలాంధ్ర - బనగానపల్లి : నాణ్యత లోపించిన స్కూల్ బ్యాగులు పంపిణీ చేశారని నంద్యాల జిల్లా గిరిజన సమైక్య అధ్యక్షుడు కాలింగ రాముడు విమర్శించారు.సీఎం జగన్మోహన్ రెడ్డి స్కూల్ బ్యాగులు ఇచ్చి నెల రోజులు కూడా కాకముందే చినిగిపోవడం జరుగుతుంది. ఏదో ఇస్తున్నాము లే అన్నట్లుగా తక్కువ ధరవే ఇవ్వడంతో ఈ పరిస్థితి వచ్చిందని విద్యార్థులు చినిగిపోతున్న బ్యాగులతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వాన్ని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని విమర్శించారు.

శాకాంబరీ అలంకారంలో దుర్గాదేవి

విశాలాంధ్ర - డోన్ రూరల్ : స్థానిక పాత బస్టాండ్‌లో వెలసిన దుర్గాదేవి ఆషాడ మాసంలో ఈనెల మూడవ తేదీన శాకంబరి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చి కనువిందు చేయనున్నదని ఆలయ కమిటీ వారు తెలిపారు. కావున భక్తాదులందరూ అమ్మవారిని దర్శించుకుని దుర్గామాత కృప కటాక్షములు పొందాలని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.